(ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 1, కెరటం న్యూస్):

'దోరెపల్లి శ్వేత అనే నేను.. తెలంగాణ ప్రభుత్వంచే వ్యవసాయ మార్కెట్ కమిటీ ఖమ్మం చైర్‌పర్సన్‌గా నియమించబడినాను.. నేను మార్కెట్ల చట్టం ను అనుసరించి నా పదవీకాలంలో రైతుల సంక్షేమం కొరకు, మార్కెట్ యార్డు అభివృద్ధి కొరకు నా శాయశక్తులా కృషి చేయుదనని దైవసాక్షిగా ప్రమాణం చేయుచున్నాను..' అని భారీ సంఖ్యలో హాజరైన రైతులు, కార్యకర్తలు, వివిధ మార్కెట్ ఉద్యోగుల కరతాళ ధ్వనుల నడుమ ఖమ్మం ఏఎంసీ చూతన చైర్‌పర్సన్‌గా నియమితులైన దోరెపల్లి శ్వేత ప్రమాణ స్వీకారం చేశారు. ఇద్దరు మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సమక్షంలో కన్నుల పండువగా ఏఎంసీ నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది.



# శ్వేత అనే నేను..

## అట్టహాసంగా ఖమ్మం మార్కెట్ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

- ముఖ్యఅతిథులుగా మంత్రులు పువ్వాడ, నిరంజన్‌రెడ్డి
- భారీగా తరలివచ్చిన రైతులు, కార్యకర్తలు
- బడ్జెట్‌లో తెలంగాణపై కేంద్రం వివక్ష..
- తెలంగాణలో పంట ఉత్పత్తులు పుష్కలం
- వ్యవసాయ, పారిశ్రామిక రంగం జోడెడ్ల బండిలా పయనం
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- బీఆర్ఎస్ సభతో ఖమ్మం జిల్లా సత్తా చూపించాం..
- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పాలన అందిస్తుంటే.. కేంద్ర సర్కారు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని అన్నారు. బుధవారం నాటి బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి కేటాయించిన నిధులే ఇందుకు నిదర్శనమని అన్నారు. గతేడాది రూ.2.25 లక్షల కోట్లు కేటాయిస్తే.. ప్రస్తుత బడ్జెట్‌లో కేవలం రూ.1.75 లక్షల కోట్లకు పరిమితం చేశారని విమర్శించారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ







రాష్ట్రం అనతి కాలంలో ఉత్పాదకత రంగాల్లో సంపదను పెంచుకుందని, తిరిగి దాని ఫలాలను ప్రజలకు చేర్చిందనీ, పుష్కలమైన వనరులు, పంట ఉత్పత్తులతో దేశానికి ఉపాధి కేంద్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు.



### కన్నుల పండువగా ఏఎంసీ ప్రమాణ స్వీకారోత్సవం..

తెలంగాణ రాష్ట్రంలో రెండో అతి పెద్ద వ్యవసాయ మార్కెట్‌గా చెప్పుకునే ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో పాటు నిరంజన్‌రెడ్డి హాజరయ్యారు. తొలుత డీఎంఓ కోలా హలం నాగరాజు, మార్కెట్ సెక్రటరీ రుద్రాక్ష మల్లేశం కలిసి నూతనంగా చైర్‌పర్సన్ దోరేపల్లి శ్వేత, వైస్ చైర్మన్ షేక్ అఫ్జల్, పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఖమ్మం మార్కెట్ మాజీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడారు. ప్రధానంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణలో వ్యవసాయ రంగం కొత్త పుంతలు తొక్కుతోందన్నారు. ఒకనాడు వెలవెలబోయిన వ్యవసాయ మార్కెట్లు బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నేడు పంట ఉత్పత్తులతో కళకళలాడతున్నాయని గుర్తుచేశారు. ఇతర రాష్ట్రాల కూలీలకు తెలంగాణ రైతుల పంట పొలాల్లో ఉపాధి పనులు లభిస్తుండడం సంతోషదాయకమని అన్నారు. మరోవైపు తెలంగాణకు అధిక సంఖ్యలో పరిశ్రమలూ వచ్చాయన్నారు. దీంతో ప్రస్తుతం తెలంగాణలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు జోడెడ్లుగా పయనం సాగిస్తున్నాయన్నారు. కేవలం ఐటీ రంగంలోనే 15 లక్షల కొలువులు అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. స్వరాష్ట్ర సాధనకు ముందు తెలంగాణలో ఏటా 60 లక్షల టన్నుల పంటలు ఉత్పత్తి అయితే ఇప్పుడు 3.06 కోట్ల టన్నుల పంటలు ఉత్పత్తి అవుతున్నాయని వివరించారు.

### ఖమ్మం మార్కెట్‌కు ఎంతో ప్రతిష్ట: మంత్రి పువ్వాడ అజయ్

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం మార్కెట్ యార్డులో బుధవారం జరిగింది. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర ర వాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కు మార్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణం చేయిం చారు. ఈ సందర్భంగా మంత్రి అజయ్ మాట్లాడుతూ.. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు రాష్ట్రంలోనే ఎంతో ప్రత్యేకత ఉందని అన్నారు. ముమ్ముందు ఈ మార్కెట్‌ను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలుపాలని ఆకాంక్షించారు. ఖమ్మం ఏఎంసీకి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పు వ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఏఎంసీ చైర్మన్ రిజర్వేషన్‌లో జనరల్ మహిళకు అవకాశం ఉన్నప్పటికీ బీసీలు, ముదిరాజ్‌ల విజ్ఞప్తి మేరకు దోరేపల్లి శ్వేతకు కేటాయించినట్లు చెప్పారు. ఐదు జిల్లాల రైతులకు ఆదెరువుగా ఉన్న మార్కెట్‌కు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని పాలకవర్గానికి సూచించారు.

### రైతుల మన్ననలు చూరగొనాలి: ఎమ్మెల్సీ తాతా మధు

వ్యవసాయ మార్కెట్‌కు పంటను తీసుకొచ్చే రైతులకు మెరుగైన సేవలందించి వారి మన్ననలు పొందాలని ఎమ్మెల్సీ తాతా మధు ఆకాంక్షించారు. సీఎం కేసీఆర్ ఆశయ సాధనకు అనుగుణంగా పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. నూతన కమిటీకి తన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు.

### సీఎం కేసీఆర్ వల్లనే అవకాశాలు: ఎమ్మెల్సీ బండ ప్రకాశ్

దేశంలో ఏ నాయకుడూ చేయని ఆలోచనను సీఎం కేసీఆర్ చేశారని ఎమ్మెల్సీ బండ ప్రకాశ్ పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ కల్పించిన రిజర్వేషన్ల వల్లనే మార్కెట్ కమిటీల పాలకవర్గాల్లో బీసీల కు, ఇతర కూలాలకు అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఖమ్మం పాలకవర్గ బా ధ్యులు ప్రభుత్వ ఆశయానికి అనుగుణం గా పనిచేయాలని సూచించారు.

### సీఎం కేసీఆర్, మంత్రులు పువ్వాడ, నిరంజన్‌రెడ్డికి కృతజ్ఞతలు: దోరెపల్లి శ్వేత (ఖమ్మం మార్కెట్ చైర్‌పర్సన్)

**తమపై నమ్మకంతో ఏఎంసీ చైర్ పర్సన్‌గా, సభ్యులుగా అవకాశం కల్పిం చిన సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, అజయ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామ ని చైర్‌పర్సన్ దోరేపల్లి శ్వేత, పాలకవర్గ బాధ్యులు అన్నారు. మార్కెటింగ్ శాఖలో ఖమ్మం మార్కెట్‌ను ప్రథమస్థానంలో నిలిపడమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. జడ్పీ, డీసీసీబీ, సుడా చైర్మన్లు లింగాల కమల్ రాజు, కూరాకుల నాగభూషణం, బచ్చు విజయ్‌కుమార్, కేఎంసీ మేయర్ నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా, బీఆర్ఎస్ నాయకులు, ఇతర ప్రముఖులు పగడాల నాగరాజు, చిన్ని కృష్ణారావు, మెంతుల శ్రీశైలం, మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, చెరుకు కృష్ణమూర్తి, వేములపల్లి వెంకటే శ్వరరావు, రఘునాథపాలెం జడ్పీటీసీ మాలోత్ ప్రియాంక, గౌరి, జేడీఎం మల్లే శం, జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల, పలువురు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.**









